ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.05.2024 సమయం : 07:05 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికల చివరి విడత పోలింగ్ కు రెండు రోజులే గడువు ఉండడంతో ప్రచారం పతాకస్థాయికి చేరింది.
2. తమ పాలనలో అవినీతిని ఉపేక్షించబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పశ్చిమబెంగాల్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో స్పష్టం చేశారు.
3. ఐక్యరాజ్యసమితి మిలిటరీ జెండర్ అడ్వొకేట్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు భారత సైన్యంలో మేజర్ రాధికా సేన్ ఎంపికయ్యారు.
4. 1999లో భారత్‌తో ఒప్పందాన్ని ఉల్లంఘించామని పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ అంగీకరించారు.

-------

**seventh and final phase of Lok Sabha elections**

లోక్ సభ ఎన్నికల చివరి విడత పోలింగ్ కు రెండు రోజులే గడువు ఉండడంతో ప్రచారం పతాకస్థాయికి చేరింది. 7 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో జూన్ 1న 57 లోక్ సభ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనుంది. 904 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న పశ్చిమబెంగాల్ లోని బరాసత్, బసీర్ హాట్ లోక్ సభ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తన పాలనలో అవినీతిని ఏమాత్రం ఉపేక్షించబోమని మోదీ తేల్చి చెప్పారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండీ కూటమికి సామాన్యుల సమస్యలు పట్టవని, తమ గురించి మాత్రమే పట్టించుకుంటారని ప్రధానమంత్రి ఎద్దేవా చేశారు. పశ్చిమబెంగాల్ లో సిఏఏ ప్రకారం మథువా వర్గానికి భారత పౌరసత్వం ఇస్తామన్నారు. మరోవైపు హిమాచల్ ప్రదేశ్ లోని కిన్నోర్ , నంఖారీ, జిల్లాల్లో

బిజెపి జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మరోవైపు నిరుద్యోగం, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడంలో బిజెపీ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ ఆరోపించారు. హిమాచల్ ప్రదేశ్ లోని గగ్రేట్ ఎన్నికల ప్రచార సభలో ఆమె ప్రసంగించారు. అటు బీహార్ లో ఆర్జేడీ అధ్యక్షుడు లాలూప్రసాద్ యాదవ్ పాట్నాలో జరిగిన ఎన్నికల సభలో పాల్గొన్నారు.

- ఎన్ ఎస్ డి

**UP LAST PHASE CAMPAIGN :**

ఉత్తరప్రదేశ్లో ఏడవ చివరి దశ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. బిజెపి సీనియర్ నాయకుడు, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈరోజు గోరఖ్ పూర్ నుంచి పోటీ చేస్తున్న సినీ నటుడు రవికిషన్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కంపియార్ గంజ్ లో జరిగిన ర్యాలీలో ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదలు అణగారిన వర్గాల కోసం ఎంతగానో కృషి చేసిందన్నారు. మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే 70 ఏళ్లు పైబడిన వారికి ఐదు లక్షల రూపాయల వరకు నగదు రహిత వైద్యచికిత్సను అందించే ఆయుష్మాన్ కార్డులను జారీ చేస్తామని చెప్పారు. ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ ప్రసాద్ మౌర్య గోరకపూర్ జిల్లాలోని బన్సగావ్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి వారణాసిలోని మోహన్ సరై ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఖుషి నగర్ లో జరిగిన ఎన్నికల ర్యాలీలో అఖిలేష్ యాదవ్ పాల్గొని బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. కాగా ఈ సాయంత్రం బన్సాగౌవ్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో జరిగే బహిరంగ సభలో రాహుల్ గాంధీతో పాటు అఖిలేష్ యాదవ్ పాల్గొని ఎన్నికల ప్రచారం చేస్తారు.

**(NSD)**

**UP CM YOGI :**

బిజెపి సీనియర్ నాయకుడు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బీహార్లోని పాట్నాసాహెబ్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని ఫతుహాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో

పాల్గొని మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అత్యాధునిక, సాంకేతిక పరిజ్ఞానాలతో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రయత్నిస్తుండగా...ఆర్జెడి,కాంగ్రెస్ పార్టీలు ఆ అభివృద్ధిని ఆటంకపరుస్తున్నాయని విమర్శించారు. ఆర్టికల్ 370 రద్దుతో తొలగించడం వల్ల జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదులకు ఎదురు దెబ్బ తాకిందని చెప్పారు.

**(NSD)**

BIRLA :

త్వరలో కాలపరిమితి ముగియనున్న 17వ లోక్ సభ – మహిళా రిజర్వేషన్ బిల్లు, ట్రిపుల్ తలాక్ రద్దు, భారతీయ న్యాయ సంహిత బిల్లులతో సహా పలు బిల్లులను ఆమోదించి చరిత్ర సృష్టించిదని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. న్యూఢిల్లీలో ఆకాశవాణితో ప్రత్యేకంగా మాట్లాడుతూ ఓం బిర్లా...తన ఐదేళ్ల పదవీకాలన్ని గుర్తు చేసుకుంటూ, ఈ చట్టాలు- దేశాన్ని సానుకూల మార్పులతో మరింత ముందుకు తీసుకెళ్తాయని అన్నారు. 17వ లోక్ సభలో జరిగిన చర్చలు- 2047 కల్లా.. వికసిత్ భారత్ నిర్మాణానికి- మార్గనిర్దేశం చేస్తాయని అన్నారు. పార్లమెంట్ కు కొత్తగా ఎన్నికయ్యే ఎంపీలకు స్వాగతం పలికేందుకు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభమై.. ఒక సంవత్సరకాలం పూర్తి చేసుకుంటున్న సందర్భాన్ని ప్రస్తావిస్తూ ఓం బిర్లా.. ఈ భవనం- ఆధునిక, సాంకేతిక సదుపాయాలతో చాలా తక్కువ సమయంలో నిర్మాణాన్ని పూర్తి చేసుకుందన్నారు.

(NSD)

NIA-TRAFFICKING

ఈశాన్య రాష్ట్రాల సరిహద్దుల నుంచి బంగ్లాదేశ్ పౌరులు, రోహింగ్యాలను అక్రమంగా భారత్ లోకి తరలిస్తున్న జలీల్ మియా ను త్రిపురలో ఎన్ ఐ ఎ అరెస్ట్ చేసింది. కేసులో ఇప్పటివరకూ 33 మంది అరెస్టయ్యారు. దర్యాప్తు కొనసాగుతుంది.

NSD

## UN AWARD- MAJ. RADHIKA SEN

ఇండియన్ ఆర్మీ మేజర్ రాధికా సేన్ ఐక్యరాజ్యసమితి మిలిటరీ జెండర్ అడ్వొకేట్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికయ్యారు. మే 30న ఐరాస అంతర్జాతీయ శాంతి పరిరక్షకుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమెకు ఈ అవార్డు అందిస్తారు. డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ స్టెబిలైజేషన్ మిషన్‌లో రాధికా సేన్ పని చేశారు. శాంతి పరిరక్షకురాలిగా  మహిళలు, బాలికల కోసం ఆమె చేసిన  సేవలను ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ప్రశంసించారు. ఆమెను నిజమైన నాయకురాలిగా అభివర్ణించారు. 2019లో మొదటిసారిగా ఈ అవార్డును మేజర్ సుమన్ గవానీ అందుకున్నారు. విధి నిర్వహణలో బలిదానం చేసిన శాంతి రక్షకులకు 'అంతర్జాతీయ ఐరాస శాంతి రక్షకుల దినోత్సవం' సందర్భంగా ఈ నెల 30న డ్యాగ్ హామర్ షోల్డ్ పతకాలను ప్రదానం చేస్తామని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ఈ పతకాలను పొందే 64 మంది సైనిక, పోలీసు, పౌర శాంతిరక్షకులలో భారతీయ జవాన్, దివంగత నాయక్ ధనంజయ్ కుమార్ సింగ్ కూడా ఉన్నారు. ఆయన సమితి శాంతిరక్షక సేన సభ్యుడిగా కాంగోలో విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేశారు. ఐక్యరాజ్యసమితి పరిరక్షక విధుల్లో 6 వేల మందికి పైగా భారతీయులు పని చేస్తున్నారు. కాంగోలో పని చేస్తున్న వారిలో 32 మంది మహిళలు ఉన్నారు.

- ఎన్ ఎస్ డి

## MOUNTAINEERING- RECORD

భారత పర్వతారోహకుడు సత్యదీప్ గుప్తా చరిత్ర సృష్టించారు. ఎవరెస్టు, లోత్సే పర్వతాలను ఒకే సీజన్‌లో అధిరోహించిన అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. కేవలం 11 గంటల 15 నిమిషాల వ్యవధిలోనే ఆ యాత్రను పూర్తి చేశారు. ప్రపంచంలోనే ఎత్తయిన 8,516 మీటర్ల ఎవరెస్టును సోమవారం మధ్యాహ్నం, నాలుగో ఎత్తయిన 8849 మీటర్ల లోత్సే శిఖరాన్ని అదే రోజు అర్ధరాత్రి వరకు చుట్టేశారు. ఒకే సీజన్‌లో ఇలా రెండు ఘనతలు సాధించిన వ్యక్తిగా గుప్తా ప్రపంచ రికార్డు సృష్టించినట్లు అడ్వెంచర్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

PAKISTAN- NAWAS SHARIF

1999లో భారత్‌తో ఒప్పందాన్ని ఉల్లంఘించామని పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ అంగీకరించారు. 1999లో అణు పరీక్షలు నిర్వహించిన తర్వాత, ఫిబ్రవరి 21 నాటి భారత ప్రధానమంత్రి వాజ్‌పేయీ పాకిస్థాన్ కు వచ్చారనీ, ఆ సందర్భంగా రెండు దేశాల మధ్య శాంతి కొనసాగేలా 'లాహోర్ డిక్లరేషన్' పేరిట చేసుకున్న ఒప్పందాన్ని తామే ఉల్లంఘించినట్లు నవాజ్ షరీఫ్ అంగీకరించారు. ఆ తీర్మానం జరిగిన కొన్ని రోజులకే పాకిస్థాన్ దళాలు కశ్మీర్‌లోకి చొరబడటం, భారత సైన్యం వారిని అడ్డుకోవడంతో అది కార్గిల్ యుద్ధానికి దారితీసిందన్నారు. మరోవైపు పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ పీఎంఎల్-ఎన్ అధ్యక్షుడిగా నవాజ్ షరీఫ్ తిరిగి ఎన్నికయ్యారు. లాహోర్ వేదికగా నిర్వహించిన పార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఆయన పేరును ఖరారు చేశారు. మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. పనామా పేపర్ల కేసులో పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.

- ఎన్ ఎస్ డి

AYUSH-PRAGATHI:

ఆయుష్ రంగాన్ని అభివృద్ధిపరిచే దిశగా మరింత పరిశోధన చేయాల్సిన అవసరం ఉందని అయూష్ వైద్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేష్ కొటేచా అన్నారు. ఫార్మా పరిశోధన, ఆయుర్ జ్ఞానం, సాంకేతిక ఆవిష్కరణలు- PRAGATI-2024 పేరిట దిల్లీలో ఏర్పాటు చేసిన సదస్సును రాజేష్ కొటేచా ప్రారంభించారు. గత పదేళ్లలో తమ మంత్రిత్వ శాఖ ఎన్నో పరిశోధన ఆధారిత కార్యక్రమాలను చేపట్టిందని రాజేష్ తెలిపారు.

(NSD)

HARYANA- HEAT

హర్యానాలోని సిర్సాలో 50.3 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. చండీగఢ్ లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పంజాబ్, హర్యానాలో రేపటి వరకూ భారీ వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NIA-TRAFFICKING**

The National Investigation Agency (NIA) arrested a key conspirator in connection with trafficking of Bangladeshi nationals and Rohingyas through the north-eastern borders of the country. According to the NIA, Jalil Miah, who is a resident of Tripura, has been arrested. Thirty-three persons were arrested earlier in the case, which NIA had taken over from Assam Special Task Force (STF). Investigations have revealed that Jalil was one of the main conspirators in the human trafficking racket and a close associate of accused Jiban Rudra Pal. Pan India searches conducted by NIA in November last year, had led to the seizure of several incriminating data, including digital devices, along with foreign currency. As per NIA investigations, a large number of Bangladeshi nationals and Rohingyas are being trafficked to India every month through the porous stretches of the Indo-Bangladesh border.

**HARYANA- HEAT**

Blistering heat continued to sweep Haryana, with Sirsa recording the hottest day of the season at 50.3 degrees Celsius yesterday. Sirsa in Haryana was the hottest place in the state. According to the meteorological department, Nunh in Haryana also sweltered at 49 degrees. As entire Haryana was under grip of severe heat, Mahendragarh recorded a high of 48.8 degrees, Narnaul 48.5 Jhajjar 48.2 degrees, Gurugram 47 degrees, Faridabad 48.4 degrees, Karnal 44.6 degrees, Hisar 48.4 degrees while Ambala registered a maximum of 44.8 degrees Celsius. Chandigarh, the common capital of the two states, was also under the influence of intense hot weather conditions. The maximum temperature in Chandigarh recorded at 46.2 degrees Celsius. According to the Met department, heat wave to severe heat wave conditions are likely to continue in Punjab, Haryana and Chandigarh on May 29-30.

## seventh and final phase of Lok Sabha elections

Campaigning for seventh and final phase of Lok Sabha elections reaches to its peak with only two days left for polling. Voting in this phase will be held for 57 Parliamentary Constituencies across seven states and a Union Territory on 1st of June. A total of 904

candidates are in the fray in this phase. Prime Minister and senior BJP leader Narendra Modi addressed a public meeting in North 24 Parganas district in support of Barasat and Basirhat Lok Sabha constituencies of West Bengal yesterday. Speaking on the ocassion, Mr Modi said, there is zero tolerance for corruption under his rule. He said, Congress and I.N.D.I.A. block do not care for common people and they only cares for themselves. He said people of Matua community in West Bengal are being given citizenship under CAA. Addressing rallies in Chholtu in Kinnaur district and Nankhari and Rohru in Himachal Pradesh yesterday, BJP National President JP Nadda stated that the BJP is seeking votes for development to once again usher in an era of progress in the country.

**PAKISTAN- NAWAS SHARIF**

Former Pakistan Prime Minister Nawaz Sharif today admitted that Islamabad 'violated' an agreement with India in 1999. His revelation came to light at a Pakistan Muslim League, PML-N general council meeting. During the meeting, Sharif asserted that he conducted nuclear tests on May 28, 1998. In response, the then-Indian Prime Minister Atal Bihari Vajpayee visited Lahore, and signed the Lahore Declaration on February 21, 1999. The agreement aimed to promote peace and stability between India and Pakistan. However, shortly after the signing, Pakistani troops infiltrated the Kargil district in Jammu and Kashmir, leading to the Kargil War, Sharif said. During the general council meeting, Sharif was re-elected "unopposed" as the President of the ruling PML-N party, six years after the Supreme Court declared him ineligible, following a ruling in the Panama Papers case.

**EVE. BIHAR CAMPAIGNING**

In Bihar, campaigning for the seventh and final phase of Lok Sabha elections has been intensified in all eight parliamentary constituencies. Senior leaders of NDA, Grand Alliance and other political parties are on a whirlwind tour of poll bound areas.

Senior BJP leader and Chief Minister of Uttar Pradesh Yogi Adityanath addressed back-to-back three election rallies in poll bound Patna Sahib and Arrah Lok Sabha constituencies.

Addressing a public meeting in Barhara in Arrah parliamentary constituency Mr. Adityanath said, after 2014 India has achieved new milestones in the world in the leadership of Prime Minister Narendra Modi.

He said the Prime Minister has made a new India where people are getting benefits of welfare schemes without any corruption.

JD (U) President and Chief Minister Nitish Kumar held several public meetings in Nalanda parliamentary constituency. Mr. Kumar alleged the RJD is taking advantage of vote bank politics.

On the other hand, RJD chief Lalu Prasad campaigned in different parts of Pataliputra parliamentary constituency in support of the RJD candidate.

RJD leader Tejashwi Prasad Yadav also held a public meeting in Murar in Buxar Lok Sabha constituency.

He also held public meetings in Sasaram, Jehanabad and Pataliputra constituencies in support of RJD, and Congress candidates.

**MOUNTAINEERING- RECORD**

Indian mountaineer Satyadeep Gupta has scripted history by becoming the first person to scale Mt. Everest and Mt. Lhotse twice in one season. He also set another record by being the first Indian to traverse from Mt. Everest to Mt. Lhotse in 11 hours and 15 minutes. According to the organizers, Gupta conquered the 8,516 metre high Mt. Lhotse on Monday at noon, followed by a triumphant ascent of the towering 8,849 metre high Mt. Everest at 12:45 am, midnight. This historic achievement marks the first Double Dual Ascent of the world’s highest and the fourth highest peaks in a single season. He was accompanied by climbing guides Pastemba Sherpa and Nima Ungdi Sherpa. Gupta had previously summited Mt Everest on May 21 and Mt Lhotse on May 22.

**UN AWARD- MAJ. RADHIKA SEN**

Indian Army Major Radhika Sen has been selected to receive the 2023 Military Gender Advocate of the Year Award. The award recognises her advocacy for women and girls while serving as a peacekeeper. Congratulating her, UN Secretary-General Antonio

Guterres called her a true leader and role model. Her service was a true credit to the United Nations as a whole, he said. The Spokesperson for Guterres, Stephane Dujarric said that Guterres will present Sen with the Award on Thursday, which is observed as the International Day of UN Peacekeepers. The award recognises the efforts of a military peacekeeper in promoting the principles of the 2000 Security Council resolution, that calls for protecting women and girls from conflict-related sexual violence and sets gender-related responsibilities for the UN. According to the UN, Sen served with the Organization Stabilization Mission in the Democratic Republic of the Congo (MONUSCO), where she helped create the Community Alert Networks in North Kivu as a platform that brought in community leaders, young people, and women "to voice their security and humanitarian concerns". Sen is the second Indian peacekeeper to receive the honour after Major Suman Gawani, who served with the UN Mission in South Sudan and received the award in 2019. Hailing from Himachal Pradesh, Sen is a biotech engineer who was studying for a master's degree at the Indian Institute of Technology Bombay when she decided to join the Army. She was assigned to MONUSCO in 2023 as the Engagement Platoon Commander with the Indian Rapid Deployment Battalion, and completed her tenure in April 2024. Of the 6,063 Indian personnel in UN peacekeeping operations, 1,954 serve with MONUSCO, 32 of them women.